ప్రజాశక్తి
సోమవారం 22 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు నీరు విడుదల చేసి

రైతులను ఆదుకోవాలి

మంత్రి నాగార్జునకు రైతు, కౌలు రైతు సంఘాల నాయకుల వినతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సాగర్ నుంచి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 2 టిఎంసిల నీటిని విడుదల చేసి, పాజెక్టు పరిధిలో సాగు చేసిన పంటలకు ఒక్కతడి నీరందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, వైసిపి సంత నూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జునకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు, కౌలు రైతు నాయకులు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు దెబ్బతినడంతో ప్రాజెక్టులోకి వచ్చిన నీరంతా సముద్రం పాలైనట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో 60వేల ఎకరాలకు, రబీలో 80 వేల ఎకరాలు సాగునీరు, 43 గ్రామాలకు తాగునీరు అందించేందులా ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలరంలో రెండు విడతలుగా గేట్లు కొట్టుకుపోవడంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతం 20 వేల ఎకరాల్లో మిర్చి, పొగాకు, వరి తదితర పంటలు చేసినట్లు తెలిపారు. ఏకరానికి లక్షలాది రూపాయల మేర పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. నవంబరు, డిసెంబరులో పడిన వర్షాలకు కుంటలు చెరువుల్లోకి చేరిన నీటిని రైతులు ఇప్పటి వరకూ పంటలకు వినియోగించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నీటి తడి అవసరం ఉందన్నారు. ఒక్కతడి నీరు అందిస్తే రైతులు పెట్టిన పెట్టుబడులు చేతికి వస్తాయన్నారు. లేకుంటే ఒక్క రూపాయ కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ నేపథ్యంలో సాగర్ నుంచి 2టిఎంసిల నీటిని గుండ్లకమ్మకు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. దీంతో స్పందించిన మంత్రి నాగార్జున మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు విజయసాయి రెడ్డితో మాట్లాడి సాగర్ నుంచి నీటిని విడుదల చేసేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె. జయంతిబాబు, పమిడి వెంకట్రావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె. మాబు, రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకట్రావు, యోనా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాగార్జునకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

తేలని ఎంపీ అభ్యర్థులు

- వైసిపి అధిష్టానం నిర్ణయంతో సందిగ్ధంలో మాగుంట
- అభ్యర్థి ఎవరన్నదానిపై ఎటూ తేల్చలేకపోతున్న టిడిపి
- అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక తర్వాతే కొలిక్కివచ్చే అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థులు ఎవరన్న దానిపై వైసిపి, తెలుగుదేశం రెండు పార్టీల్లోనూ సందిగ్ధం నెలకొంది. ఇప్పటికీ రెండు పార్టీల్లో స్పష్టత లేదు. ఎటూ తేల్చలేదు. ఇంకా తర్జనభర్జనలే కొనసాగుతున్నాయి. కొత్త కొత్త వ్యక్తులు పోటీకి సిద్ధమవుతున్నా వారిపైనా స్పష్టతలేదు. అధిష్టానాలు ఇంకా ఎంపీ అభ్యర్థులపై దృష్టి సారించలేదు. ఎందుకంటే ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దించాలంటే భారీగానే ఖర్చు పెట్టుకోవాలని పార్టీలు బహిరంగంగానే సూచిస్తున్నాయి. టిక్కెట్ ఆశించే నేతలు కనీసం రూ.100 కోట్లు చూపాలంటున్నారు. ఇంత మొత్తంలో ఎన్నికల్లో పెట్టే పారిశ్రామిక వేత్తలుగానే ముందుకు రావాల్సి ఉంది. వీరికోసం ఇంకా ఎదురు చూస్తున్నారు. ఎంపీ అభ్యర్థుల ఎంపిక ఢిల్లీపీఠం పెద్దల నిర్ణయంపైనా ఆధారపడి ఉందనే చర్చ సాగుతోంది. ఎవరంటే వాళ్లను పెట్టేపరిస్థితిలో పార్టీలు కనిపించడం లేదు. ఇక సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయ భవితవ్యం కూడా ఇపుడు అయోమయంగా మారింది. కారణాలేమైనా వైసిపి అధిష్టానం ఈసారి టిక్కెట్ లేదని తేల్చింది.ఈ విషయం ఆయనకు కూడా చెప్పేశారు. మాజీమంత్రి బాలినేని కూడా అన్ని ప్రయత్నాలు చేశారు.మాగుంట కోసం అధిష్టానంపై తీవ్రస్థాయిలో వత్తిళ్లు చేశారు. ఆయన కూడా అసంతృప్తికి గురయ్యారు. చివరికి ఆయన భవితవ్యమే ప్రశ్నార్థకంగా మారడంతో మాగుంట విషయం వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒంగోలులో ఇళ్ల స్థలాలకు నిధులు తెచ్చుకున్నారు. అసెంబ్లీస్థానాల్లో తాను సూచించిన నేతలను పెడుతున్నారు. మాగుంట వ్యవహారం వదిలేశాక సిఎం జగన్ బాలినేనిని పిలిచి మాట్లాడారనే చర్చ సాగుతోంది. జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు ఇపుడు బాలినేనితోనే చర్చిస్తున్నారు. వైసిపి నుంచి ఎంపీ అభ్యర్థి ఎరన్న దానిపై స్పష్టత లేదు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి పేరు ఇపుడు పరిశీలనలో ఉంది. ఆర్థికంగా ఆయన సరిపోతాడా?లేదా ?అనే చర్చకూడా పార్టీనేతల్లో సాగుతోంది. ఆయన కాకుంటే మరెవరు?అంటే వేరేపేర్లు వినిపించడం లేదు. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా పార్లమెంట్ టిక్కెట్ ఆశిస్తున్నారు. దర్శి టిక్కెట్ వ్యవహారం కోసం పిలిచి ఒకసారి మాట్లాడారు.తర్వాత కూడా మరోసారి పిలిచారు. అధిష్టానం పెద్దల ముందు ఇదే ప్రతిపాదన ఉంచారు. అయితే ఏ నిర్ణయం తీసుకోలేదు. ఆఖరు నిమిషంలో వైవి. తనయుడిని ఏమైనా రంగంలోకి దించుతారా ?అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో 2లో

లెనిన్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాచరికం, వెట్టిచాకిరి, వలస పాలన విధానాలను మార్క్సిజం ద్వారా అంత మొందించిన లెనిన్ స్ఫూర్తితో నాయకులు ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పునాటి ఆంజనేయులు కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో లెనిన్ శత వర్ధంతి ఆదివారం నిర్వహించారు. తొలుత లెనిన్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ 107 సంవత్సరాల క్రితం మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాచరికం వెట్టి చాకిరి, వలస పాలన విధానం, అవిద్య, అంతులేని దోపిడీ, దురాక్రమణ లాంటి ఆటవిక పాలన విధానాన్ని అంతం చేసేందుకు మార్క్సిజం అనే సిద్ధాంత వెలుగులో లెనిన్ సారధ్యంలో రష్యాలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవ రాజ్యం ఏర్పడిందన్నారు. రష్యా విప్లవం విజయవంతం కావటంతో చైనాలోనూ అరుణ పతాకం బలమైన పునాదులు ఏర్పరచకుందన్నారు. పెట్టుబడి దారీ సమాజంలో ప్రజల, కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతూనే ఉంటుందన్నారు. మార్క్సిజంపై తన రచనల ద్వారా మార్క్సిజం ప్రపంచానికి అన్వయించటానికి లెనిన్ రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేశారన్నారు. లెనిన్ నిర్వహించిన పాత్ర ఇప్పటికీ ప్రపంచం మరువలేనిదన్నారు. సంపద కొద్ది మంది చేతుల్లో కుప్పలుగా చేరటంతో ప్రజలు నిత్యం ఉపాధి, తిండి, కూడు, గుడ్డ కోసం అల్లాడుతూనే ఉంటార న్నారు. ప్రభుత్వాలు కూడా పెట్టుబడి దారుల పక్షాన నిలిచి వారికి ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. పెట్టుబడిదారీ సమాజం ఉన్నంతకాలం నిరుద్యోగం రాజ్యమేలుతూనే ఉంటుందన్నారు. యాంత్రీకరణ పేరుతో పరిశ్రమలలో కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిస్తున్నారన్నారు. తద్వారా కార్మికులు మరింత బానిసలుగా మారతారన్నారు. కార్మిక హక్కులు హరించి వేస్తాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మిక వర్గానికి,శ్రామిక వర్గానికి, ప్రజలకు మార్క్సిజం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. లెనిన్ స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ దేశంలో బిజెపిని గద్దె దించటమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. బిజెపితో అంటకాగుతున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు.రానున్న ఎన్నికలలో సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. . అనంతరం ప్రజాశక్తి బుక్ హౌస్‌లోని లెనిన్ రచనలు, లెనిన్ క్యాలెండర్‌ను 2లో

లెనిన్ క్యాలెండర్, రచనలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం వీడి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెకటరేట్

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం వీడి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ అధ్యక్షత ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత నెల 12 నుంచి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. పదే పదే విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం స్పందించక పోవడంతో తప్పక సమ్మె లోకి వెళ్ళే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వమే కల్పించిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాట్యుటి, పెన్షన్ అమలు చేయాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరుతుంటే వారిపై ఎస్మా లాంటి చట్టాలను ప్రయోగించటం అమానుషమన్నారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద్ మాదిగ, దళిత ఉద్యమ నాయకులు 2లో

తేలని ఎంపీ అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోంది. ఏదేమైనా పార్లమెంట్ అభ్యర్థిపై వైసిపి తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు. అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యాకే దీనిపై ఆలోచిస్తారని సమాచారం. తెలుగుదేశం విషయానికి వస్తే బయట నేతలు కూడా ఇక్కడ పోటీకి సన్నాహాల్లో ఉన్నారనే చర్చ ఉంది. వైసిపి టిక్కెట్ నిరాకరించాక ఎంపీ మాగుంట వస్తారనే ప్రచారం బాగా ఉంది. ఆయన మాత్రం తెలుగుదేశం వైపు వెళుతున్నారా ?లేదా ?అనే సంకేతాలు కూడా ఇవ్వలేదు. ఇంకా ఎదురుచూసే ధోరణిలోనే కనిపిస్తున్నారు. వైసిపి అధిష్టానం ఏదో నిర్ణయం తీసుకున్నాకే తదుపరి నిర్ణయం తీసు కోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి జిల్లా నేతలకు కూడా మాగుంట విషయంలో స్పష్టత లేదు. నేరుగా చంద్రబాబుతో ఏమైనా మాట్లాడు కుంటున్నారా? ఆయన నిర్ణయం ఏమిటనే దానిపైనా చర్చ నడుస్తోంది. ఏం జరుగుతుందనేదీ జిల్లా నేతలకు తెలియడం లేదు. ఇక తెలుగుదేశం నుంచీ బీసీలకు అవకాశంపైనా చర్చ సాగుతోంది. వ్యాపార రంగాల్లో స్థిరపడిన బడాలకోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా నేతల పరిశీలనలో ఏ ఒక్కరి పేరు వినిపించడం లేదు. చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారనే భావనలోఉన్నారు. ఇంకా చెప్పాలంటే టిడిపి జిల్లానేతలు ఎంపీ అభ్యర్థిపైనే చర్చ చేయడం లేదు. ఆఖరు నిమిషంలో ఎవరో ఒకరు వస్తారనే భావనలో ఉన్నారు. రాజకీయ పొత్తులపై స్పష్టతకు వచ్చాక ఎంపీ విషయంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. ఏదేమైనా రెండు పార్టీల్లోనూ ఎంపీ అభ్యర్థులపై సందిగ్ధం కొనసాగుతోంది.

లెనిన్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్, ప్రజాశక్తి బుక్ హౌస్ బాధ్యులు పి.రజని, ప్రజాశక్తి దినపత్రిక జనరల్ మేనేజర్ ఎంఎల్వి.ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి.బ్రహ్మం, సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం వీడి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ న్యాయవాది యం.బుద్ధకోటి మాట్లాడుతూ సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, అణగారిన వర్గాల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సుప్రీంకోర్టు చెప్పిన కనీస వేతనం, గ్రాట్యుటి ఇవ్వకుండా వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం చేయటం దుర్మార్గమన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 జారీ చేయడం దారుణమైన చర్యని తెలిపారు. వెంటనే ఆ జీవోను ఉప సంహరించి, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి. కల్పన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ చర్యను సామాజిక సంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని, సమ్మె చేస్తున్న అంగన్ వాడీలకు అండగా నిలబడాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అట్లూరి రాఘవులు, జిల్లా ఉపాధ్యక్షుడు అత్తంటి శ్రీనివాసరావు, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అన్నాకు టికెట్ కేటాయించాలి

ప్రజాశక్తి-గిద్దలూరు

ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ టికెట్‌ను మరొకసారి కేటాయించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అభిమానులు, స్థానిక వైసీపీ నేతలు కోరుతున్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే అన్నా అభిమానులు మాజీ మంత్రి బాలినేనిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు బాలినేనితో మాట్లాడుతూ 2019 ఎన్నికలలో 80 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించుకున్న రాంబాబును మళ్లీ 2024 ఎన్నికలలో గెలిపించుకోవడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నియోజకవర్గంలో అందరినీ కలుపుకుపోతూ, అందరినీ నవ్వుతూ పలకరించే అన్నా రాంబాబుకు మరొకసారి టికెట్ కేటాయిస్తే వైసీపీ విజయానికి తిరుగుండదని వారు అన్నారు. స్పందించిన బాలినేని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి అన్నా రాంబాబు టికెట్ విషయం మాట్లాడి, నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బాలినేనిని కలిసిన వైసీపీ నాయకులు, అన్నా అభిమానులు

బాలినేనిని కలిసిన వారిలో భూమా బాల నరసింహారెడ్డి, నెమిలిదిన్నె చెన్నరెడ్డి, బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, కంభం మాజీ యార్డ్ చైర్మన్ ఏలేం వెంకటేశ్వర్లు, ఏలేం మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ, జడ్పీటీసీలు, ఆరు మండలాల కన్వీనర్లు, జేసీస్ కన్వీనర్లు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా కులగణన సర్వే

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కులగణన సర్వే కొనసాగింది. ఆదివారం పట్టణంలోని ఇందిరా నగర్, చైతన్య నగర్, వినుకొండ రోడ్డు, బీసీ కాలనీలలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వేలో ఎటువంటి లోటు పాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించాలని సర్వే సిబ్బందికి ఎంపిడివో వైవీ నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. సర్వే చేస్తున్న సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి చెంచయ్య

వర్ధంతి సభలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ

ప్రజాశక్తి-మార్కాపురం

నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరి తుది శ్వాస వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి, ఆదర్శప్రాయులు రావులపల్లి చెంచయ్య అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. దివంగత రావులపల్లి చెంచయ్య 18వ వర్ధంతి సభ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి అందే నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బాలమురళీకృష్ణ మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాసిం మాట్లాడారు. ఈ సందర్భంగా రావులపల్లి చెంచయ్య చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, పార్టీ నాయకులు అందే నాసరయ్య, ఎస్‌కె కాశిం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు టి రేణుక దేవి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎన్‌వి రమణ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న చైర్మన్ తదితరులు

జిల్లాస్థాయి క్రికెట్ విజేత 'బూరేపల్లి'

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడులో ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీ నుంచి 21వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 40 టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలలో బూరేపల్లి క్రికెట్ టీం ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ప్రథమ బహుమతిగా 20 వేల రూపాయల బహుమతిని మైనంపాడు గ్రామానికి చెందిన గొడుగు మస్తాన్ అండ్ సన్స్ ఏర్పాటు చేసి విజేతలకు అందజేశారు. రెండో బహుమతిని ఎస్‌సిసి టీం గెలుచుకుంది. రెండో బహుమతి పదిహేను వేల రూపాయలను కిలారి శ్రీను బ్రదర్స్ అందజేశారు. మూడో బహుమతిగా 10 వేల రూపాయలను పిఈటి లెవెన్స్ టీం గెలుచుకుంది. ఈ బహుమతిని ఎఫ్‌సిసి మైనంపాడు వారు పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు గొడుగు మస్తాన్, గొడుగు కాలేషా, శిద్దాబత్తుల రమేష్, నిర్వాహకులు అవినాష్, మాల్యాద్రి, గణేష్, ఆసు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య పనులు చేసే వారు ఎప్పటికప్పుడు సైడు కాలువలను కూడా శుభ్రం చేయాలని నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. 10,11వ వార్డులో ఆదివారం ఆయన పర్యటించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నగర పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కౌన్సిలర్ దత్తాత్రేయ, నారాయణ, కల్లూరి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

LL.M ADMISSIONS
INDIRA PRIYADARSINI LAW COLLEGE
South by-pass, Pelluru, ONGOLE - 523272.
LL.M MANAGEMENT QUOTA/ SPOT ADMISSIONS
(Constitutional and Administrative Law
AND
Corporate and Securities Law Branches)
Eligibility : B.L / LL.B Degree
For Details, Contact: 96668 78981, 90322 50156
C.V. RAMAKRISHNARAO, M.A.,M.L
Secretary & Correspondent

జడ్పీటీసీకి బూచేపల్లి పరామర్శ

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు కొత్తపాలెంలో తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకోగా దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదివారం ఆయనను పరామర్శించారు. అదే విధంగా వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డిని ఇంటి వద్ద కలిశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు వలి, సుబ్బారావు, పులి ప్రసాద్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

జగన్ రెడ్డి పాలనలో బీసీలకు వెన్నుపోటు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న జగన్ రెడ్డి బీసీల సంక్షేమానికి అడ్డుకట్ట వేసి, వెన్నుపోటు పొడిచాడని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి వైసీపీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపట్టిన "జయహో బీసీ" కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం కష్టంశెట్టి పల్లె గ్రామంలో బీసీలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశోక్ రెడ్డి మాట్లాడారు. నాడు బీసీల ఓట్లు దండుకోవటానికి అబద్ధపు హామీలను ఇచ్చాడని, ఆ తరువాత బీసీల నడ్డి విరిచాడని అన్నారు. పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేశాడన్నారు. కార్పొరేషన్ల ద్వారా బీసీలకు ఒక్క రూపాయి కూడా రుణాలు అందించలేదని అన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్య అందించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీసీలంతా టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, స్థానిక బీసీ నాయకులు మాజీ సర్పంచ్ బొడ్డు రంగారావు, మాజీ జడ్పీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, భూపని తిరుమలయ్య, పీక్కిలి నాగరాజు, మండ్ల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు
OS No : 493/2020
కల్లూరి శ్రీనివాసరావు ... వాది
మరియు
కందిమళ్ళ రామాంజనేయులు ... ప్రతివాది
To
కందిమళ్ళ రామాంజనేయులు,
తండ్రి నారాయణస్వామి,
డోర్ నెంబర్.7-278(6/1), సుజాతనగర్,
1st లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
పై నెంబరు దావాలో వాది పైన తెలిపిన కోర్టు యందు మీ పై తనకు రావలసిన బాకీ నిమిత్తమును రాబట్టు కొనుటకు పైనెంబరు దావా దాఖలు చేయగా కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 10-02-2024కి వాయిదా వేసి ఉన్నారు మీరు ఆరోజు ఉదయం 10:30 నిమిషాలకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమునందు దావాను తీర్మానం చేయగలరని తెలుసుకునేది.
// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
ఇట్లు
వద్దినేని రామమూర్తి
మారెళ్ళ చంద్రశేఖర్
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No. 806/2022
O.S. No. 120/2018
లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి వగైరాలు ..పిటీషనర్‌లు
Vs
లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి వగైరాలు ..రెస్పాండెంట్స్
To:
R1: లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి, 58 Years, S/o. రామయ్య @ రామిరెడ్డి, హిందు, వ్యవసాయం. R2: లక్కిరెడ్డి వెంకట నరశింహారెడ్డి, 56 Years, S/o. నరసారెడ్డి, హిందు, వ్యవసాయం. R3: ఉప్పలపాటి నరసమ్మ, 54 Years, W/o. పెద్దిరెడ్డి, హిందు, గృహిణి. R1 & R2 are R/o. అంకేపల్లి గ్రామం, మద్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా. R3 is R/o చింతపాలెం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు పిటిషనర్‌లు పిటిషన్ పరిహారము కోరి మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తే.06-02-2024 ది ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 06-02-2024
స్థలం: దరిశి
తేది: 20-01-2024
గువ్వల శ్రీనివాసులరెడ్డి
అడ్వకేట్, దరిశి.
సెల్: 9346917985

కార్యకర్తలతో 'తాటిపర్తి' ఆత్మీయ సమావేశం

ఎక్కడికి వెళ్లినా అదే జనం.. అదే ఆదరణ ● ఆయన రాకతో వైసిపిలో నూతనోత్సాహం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని తోకపల్లి పంచాయతీలోని హనుమాన్ జంక్షన్ (కుంట)లో వైసిపి యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆత్మీయ సమావేశం, పరిచయ కార్యక్రమాన్ని ఏపీ రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్, మాజీ జడ్‌పిటిసి దుగ్గెంపుడి వెంకటరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మార్కాపురం రోడ్‌లో నిర్వహించారు. తొలుత ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తాటిపర్తి చంద్రశేఖర్‌కు వైసిపి శ్రేణులు దుశ్శాలువాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బోడిరెడ్డిపల్లి నుంచి డప్పు వాయిద్యాలతో, బాణాసంచా పేలుస్తూ ర్యాలీగా బయలుదేరి పూల వర్షం కురిపించారు. కుంటకు చేరుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం తాటిపర్తి చంద్రశేఖర్ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. పెద్దారవీడు మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సాధారణ వ్యక్తినని, మీ వాడినని, నన్ను ఆదరిస్తే మీ సేవకుడిగా ఉంటానని

కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిస్తున్న 'తాటిపర్తి'

అన్నారు. సమస్యల పరిష్కారానికి మీ వెన్నంటి ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నీరు-చెట్టు ద్వారా టిడిపిలో దోచుకున్నట్లు ఈ ప్రభుత్వంలో జరగదన్నారు. సాగు, తాగునీటికి సమస్యగా ఉందని, ఈ సమస్యపై మాజీ సిఎం డాక్టర్ వైఎస్ఆర్ గుర్తించి వెలుగొండ ప్రాజెక్టును ఈ ప్రాంతంలో నిర్మించారని, వెలుగొండ రెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని, ఈ ప్రాజెక్టును త్వరలోనే సిఎం జగన్మోహన్‌రెడ్డి పూర్తి చేసి ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేస్తారని తెలిపారు. గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని తోలిన వారికి బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తానన్నారు. ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే సొంత నిధులతోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలు చెవుల్లో ఉన్నాయని, వైసిపి ప్రభుత్వం రూ.4.70 లక్షల కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందని అన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ట్యాబులు అందజేసిన ఘనత వైసిపికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్‌పిటిసి చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, త్రిపురాంతకం కన్వీనర్ పోలిరెడ్డి, త్రిపురాంతకం మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి, ఎంపీటీసీ ఉప్పలపాటి భాగ్యరేఖ, మాజీ ఎంపీపీ చిన్న కోటిరెడ్డి, వైస్‌ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, పోటు కుమారి, గంగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు అల్లు వెంకటేశ్వరరెడ్డి(డీలర్), గొట్టం వేణుగోపాల్‌రెడ్డి, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృత్తి రక్షణ కోసం చర్యలు తీసుకోవాలి

జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి

ప్రజాశక్తి-చీమకుర్తి

గొర్రెలు, మేకల పెంపకం దార్ల వృత్తి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చీమకుర్తిలో రెండో రోజు గొర్రెలు మేకల పెంపకందార్ల అవగాహన తరగతులను సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు ప్రారంభించారు. ఈ తరగతులకు చీమకుర్తి మండలం సంఘం కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ మానవ సమాజానికి ఒక బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఈ వృత్తిలో సన్న చిన్నకారు, పేద రైతులు ఎక్కువగా ఉన్నారని, ఏ ప్రభుత్వం వచ్చినా వీరి అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయని

మాట్లాడుతున్న తిరుపతిరావు

అన్నారు. వృత్తి అభివృద్ధి కోసం బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించడం లేదని, వీరి అభివద్ధి కోసం వచ్చిన నిధులను కూడా ప్రభుత్వం వేరే అవసరాలకు వాడుతోందని అన్నారు. మందులు టీకాలు నత్తల నివారణ మందులు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి సకాలంలో ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు పాల్గొని రాజకీయ, సామాజిక పరిస్థితులపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు, కండే బాలకృష్ణ, బి శివయ్య, నక్క గంగరాజు, కొండరాజ్ జయరాం, రావులపల్లి రామాంజనేయులు, జనార్ధన్, రమేషు పాల్గొన్నారు.

ముడిపడిన 'మార్కాపురం'

ఆర్థిక సమస్యతో జంకెను పక్కన పెట్టారంటూ ప్రచారం ● కొనసాగుతున్న సస్పెన్స్

ప్రజాశక్తి-పొదిలి: మార్కాపురం నియోజకవర్గ అధికార పార్టీ అభ్యర్థి ఎంపిక పూర్తిగా కొలిక్కి వచ్చినట్లు కనిపించడం లేదు. ప్రస్తుతానికి మొగ్గు కుందురు నాగార్జునరెడ్డి వైపు ఉన్నట్లు అనిపిస్తున్నా నిన్నటి నాలుగో జాబితా ఆయన పేరు లేకపోవడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ జాబితాలో కచ్చితంగా టికెట్ ఖరారు అనుకుంటున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్రాకు జలక్ ఇచ్చిన జగన్ ఆ నియోజకవర్గంలో ఒక సామాన్య జడ్పిటిసిగా ఉన్న వ్యక్తిని తెరపైకి తీసుకురావడంతో మార్కాపురంలో కూడా ఇటువంటి పరిస్థితే ఏర్పడుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత నెల రోజులుగా కొనసాగుతున్న ఈ సస్పెన్స్ మరో రెండు మూడు రోజులు కొనసాగే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. మొదట కుందురుకు ఆ తర్వాత జంకెకు అంటూ రెండు మూడు పర్యాయాలు మీడియాలో రావడం, చివరకు ఎటూ తేల్చకుండా ప్రస్తుతం ఉన్న నాన్పుడు ధోరణి ఇక్కడ ఇరు గ్రూపుల నాయకులు, కార్యకర్తల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. వై నాట్ 175 నినాదంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నప్పటికీ 'ఆదిలోనే హంసపాదు' అన్నట్లు రాష్ట్రంలో రోజు రోజుకూ మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎవరికి టికెట్ వస్తుందో రాదో అనే డైలమాలో క్యాడర్ కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు ఆర్థికంగా బలమైన శక్తిగా లేని జంకె వెంకటరెడ్డిని తప్పిస్తున్నారనే ప్రచారం సాగడంతో పాటు కుందురుకే టికెట్ అంటూ ఆయన అభిమానులు కొందరు సోషల్ మీడియాలో విపరీతంగా హల్చల్ చేస్తున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తారంటూ ప్రచారం చేస్తున్న ఐ ప్యాక్ టీం కూడా ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే విషయంలో ముందు ప్రచార ఆర్భాటం చేసి తరువాత తడబడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఇక్కడి నుంచి పోటీ చేయాలని శిద్దా కుటుంబానికి ఛాన్స్ ఇచ్చిన జగన్, వారు వెనుకడుగు వేయడంతో సిట్టింగ్‌ను కొనసాగిస్తారా? జంకెకు ఇస్తారా అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అధికార పార్టీలో ఎమ్మెల్యే వర్గం, వ్యతిరేక వర్గంగా రెండుగా చీలి సోషల్ మీడియాలో ఎవరికి వారే పట్టుదల పంతాలతో పోస్టులు పెడుతుండడం చివరికి ఏ మలుపు తిరుగుతుందోనని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

ప్రథమ సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రథమ సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్ అని, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి రావులపల్లి చెంచయ్య అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో రష్యా ఉద్యమ నేత లెనిన్ 100వ వర్ధంతి, రావులపల్లి చెంచయ్య 17వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్గరహిత, దోపిడీరహిత సమాజం కోసం లెనిన్ చేసిన ప్రయత్నాల వల్ల ఆయన అధికారంలో కొనసాగిన ఏడేళ్ల కాలంలోనే భూమి, భుక్తి, శాంతి కోసం కావలసిన ఏర్పాట్లు జరిగాయన్నారు. చెంచయ్య ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత ఏఐటీయూసీ జిల్లా నాయకులుగా పని చేసి పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. లెనిన్, చెంచయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, కెవి కృష్ణగౌడ్, బాణాల రామయ్య, విశ్వరూపాచారి, మొగిలి వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, సాంబశివయ్య తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి లెనిన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్థంతి సందర్భంగా మండలంలోని ముంగమూరు గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం షేక్ మస్తాన్ అధ్యక్షతన శత వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు షేక్

మాట్లాడుతున్న మాబు

మాబు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటిసారిగా మార్క్సిజాన్ని ఆచరణలో పెట్టి 1917లో విప్లవాన్ని సాధించి రష్యాలో సమసమాజాన్ని స్థాపించిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అన్నారు. పెట్టుబడిదారీ దోపిడీ విధానానికి వ్యతిరేకంగా కార్మికవర్గ నాయకత్వంలో రైతాంగాన్ని, పేదలను కలుపుకొని పోరాటాలు నిర్వహించారని అన్నారు. రష్యా వెనుకబడిన మన లాంటి దేశాలకు ఆర్థికంగా సాయం అందించిందన్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని కూడా పంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, ఎం శ్రీనివాసరావు, కె రవి, షేక్ నాగూర్, షేక్ నాగూర్‌బీ, ఏ బసవమ్మ పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి వైసిపి సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డిని ఆదివారం హనుమంతునిపాడు మండలం ముప్పలపాడు పంచాయతీకి చెందిన

వైసిపి నాయకులు, కార్యకర్తలు రాజాల ఆదిరెడ్డిని కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజాల ఆదిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే మాట్లాడుకొని పరిష్కరించుకుందామని అన్నారు. అందరం కలిసి వైసిపికి అండగా నిలిచి జగనన్న నిర్ణయించిన కనిగిరి అసెంబ్లీ అభ్యర్థిని,ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిని గెలిపించుకుందామని అన్నారు. ఎంపీటీసీ గూడూరి బెంజిమెన్, మాజీ వైస్ ఎంపీపీ మూరక వెంకటరెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ దిరిశం ఆదిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, గురుస్వామి, నాగేశ్వరావు, చిన్న బాలయ్య, దానియేలు, వెంకట చెన్నయ్య, పగులయ్య, నాగేశ్వరావు, కత్తి అశోక్, బాలకృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలంలోని గొబ్బూరు గ్రామంలో రైతు వెన్నా పెద్దవెంకటేశ్వరరెడ్డి పొగాకు బ్యారన్ అగ్నికి ఆహుతి అయింది. అదును సమయంలో పంటను ఇంటికి తీసుకొచ్చి బేరన్‌ను కాలుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఈ ఘటన చోటుచేసుకుని బ్యారన్‌లోని ఆకు మొత్తం కాలి బూడిదైపోయింది. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.4 లక్షల వరకు నష్టం జరిగినట్టు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. బోర్డు వారు సహకరించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సంవత్సరం పొడవునా పెట్టుబడిపెట్టి, కష్టపడి చేతికి వచ్చిన పంట కాలిపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'బుర్రా'ను తప్పించడం పట్ల నిరసన

ప్రజాశక్తి-పిసిపల్లి

శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నుంచి తప్పించటాన్ని పెదచెర్లోపల్లి మండల పరిధిలోని 18 పంచాయతీల వైసిపి నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో ఖండించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పెదచెర్లోపల్లి మండల నాయకులు, జెసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, పులి వెంకటేశ్వర్లు, మండల అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ యేరువ నరసింహం, గుర్రం మాల్యాద్రి, గోపిరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచులు నల్లగంగుల శ్రీను, మచ్చా మాలకొండయ్య, ఎంపీటీసీ సభ్యులు ఆరుమూళ్ల కుమారి, సచివాలయాల కన్వీనర్లు పరుచూరి రమేష్, మడతల ఓబుల్‌రెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, కొండ్రెడ్డి గోపాల్‌రెడ్డి, డబ్బుగొట్టు వేణుగోపాల్, మన్నం బాబు, వేణు, బసవయ్య, కాకునూరి వెంకటేశ్వర్లు, ఉగ్రారెడ్డి, దేశిరెడ్డి బ్రహ్మ, మాదాల కృష్ణారెడ్డి, మడతల వెంగళరెడ్డి, కరణం మహాలక్ష్మయ్య, తోడేటి నాగేశ్వరరావు, వెన్నం దివ్య, మాజీ ఎంపిటిసి కొడవటిగంటి సీమోను, మాదాల శ్రీను, తపాల శ్రీను, వల్లెం మాల్యాద్రి, పిల్లి నాగిరెడ్డి, లెక్కల మాల్యాద్రి, లెక్కల మణికంఠ, లెక్కల మాల్యాద్రి, షడ్రక్ బాబు, పెసల తిరపతయ్య, కిషోర్, ఏసుపాదం, అత్యాల యోహాను, సురేష్, పెద్దిరెడ్డి చలమారెడ్డి, కుక్కపల్లి శ్రీను, కొలికి నరసింహం, కాంచాని రవి, మాల్యాద్రి, మధు, వడ్డె శ్రీను, పరిశుద్ధం, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జంకెను కలిసిన వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల, నాయకులు

జంకెను కలిసిన దద్దాల

ప్రజాశక్తి-కనిగిరి: వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని ఆయన నివాసంలో వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డిని శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కనిగిరిలో వైసిపి జండా ఎగరడం ఖాయమని, అధిక మెజారిటీతో దద్దాల నారాయణ యాదవ్ గెలవనున్నారని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డిలు జంకె వెంకటరెడ్డికి తెలియజేశారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ దద్దాల నారాయణ గెలుపునకు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. కనిగిరి నియోజకవర్గం దళిత నాయకులు కటికల వెంకటరత్నం, పీసీ పల్లి ఎంపీపీ అత్యల జఫన్య, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, నారాయణస్వామి, ముద్దపాడు సర్పంచ్ మూలే రాజశేఖర్‌రెడ్డి, వాగుపల్లి సర్పంచ్ మూలే గోవిందరెడ్డి, చిన్నర్లపాడు సర్పంచ్ బాబు, వైసిపి నాయకులు ఓకే రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, నాగార్జునరెడ్డి, మహేంద్ర, పండు, శ్రీహరిరెడ్డి, బీసీ నాయకులు కొండయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య

రైతుల ఆందోళన

ప్రజాశక్తి - కొల్లూరు

దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉన్న 1.20లక్షల బస్తాలు పసుపు, మినుము ఈనెల 19న జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయినవి. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో రైతులకు సంబంధించిన సుమారు 20వేల బస్తాల పసుపు నిల్వ చేసుకుని ఉన్నారు. ఆ పసుపు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ స్థితిలో రైతుల సమస్యలు తెలుసు కోవడానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య అధ్యక్షతన కిష్కిందపాలెంలో నష్టపోయిన రైతులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జె శివశంకర్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు వచ్చి రైతులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు నష్టం జరిగిన మాట నిజమని అన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

నేడు వైసిపి బస్సు యాత్ర

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను నేడు చీరాలకు రానందని వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, వైసిపి అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత ఏడాది అక్టోబర్‌లో బోయిన వారిపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో కాలిరకి గాయమై శాస్త్ర చికిత్స అనంతరా ఆయన తిరిగి చీరాల వచ్చారు. రామకృష్ణాపురంలోని స్వగృహం వద్ద బస్సు యాత్ర వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత ఏడాది అక్టోబర్ నెలలో జరగవలసిన బస్సు యాత్ర తనకు రోడ్డు ప్రమాదం జరగడంతో అప్పట్లో అధిష్టానం వాయిదా వేసినట్లు తెలిపారు. తన ఆరోగ్యం మెరుగుపడటంతో బస్సు యాత్రను ప్రస్తుతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కారంచేడు గేటు నుండి నేడు మధ్యాహ్నం 3గంటలకు యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. బైక్ ర్యాలీతో స్వాగతం పలుకుతూ ఆర్ అండ్ బి అతిథి గృహంలో కొద్దిసేపు ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. బస్సు యాత్రలో మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, మంత్రి విడదల రజని, అంజద్ బాషా, ఎంపి నందిగం సురేష్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, బీదా మస్తాన్‌రావు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఒంగోలు, నెల్లూరు నగర ఎంఎల్‌ఎ బాలినేని శ్రీనివాసరెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చీరాల ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణమూర్తి, పరిశీలకులు మురుగుడు హనుమంతరావు హాజరుకానున్నట్లు తెలిపారు. వివిధ హెూదాలోని నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, కౌన్సిలర్లు లలిత గోలి స్వాతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఏలూరిని కలిసిన కొండయ్య

ప్రజాశక్తి - కారంచేడు

పర్చూరు ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావును టిడిపి చీరాల ఇన్చార్జి ఎంఎం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. కారంచేడులో టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏలూరిని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

రేపల్లెలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కారంచేడులో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపున్న ఏలూరి

భట్టిప్రోలులో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్‌వాడిల సమస్యలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కోటి సంతకాలతో విజయవాడ చేరుకుంటామని, టెర్మినేషన్స్ ఆపకపోతే ఈ ప్రభుత్వం కార్మికవర్గ ద్రోహిగా ఇంటిదోవ పట్టక తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. మహిళలు 5రోజుల నుండి విజయవాడలో నిరవధిక నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించటం లేదంటే ప్రభుత్వం వైఖరి అర్ధం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడిలను అణిచివేస్తే రాష్ట్రంలో ఉన్న మిగిలిన కార్మికవర్గం కూడా భవిష్యత్తులో తమ అందరినీ కూడా ఇలానే అనిచిపెడతాడని, రాష్ట్రవ్యాప్తంగా కోటిమందిగా ఉన్న కార్మిక కుటుంబాలు, ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఇంటికి పంపిస్తారన్న విషయం ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, నాయకులు ఎన్ కృష్ణకుమారి, డి జ్యోతి, నిర్మల జ్యోతి, కె రత్నకుమారి, రజిని, జయప్రద, ప్రజా సంఘాల నాయకులు కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు, కె రమేష్ పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్‌వాడీ నిరసనలో భాగంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన దీక్షా శిభిరాన్ని ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు సందర్శించారు. అంగన్‌వాడీలు ఆదివారం వినూత్నంగా మోకాళ్లపై నిలబడి దండాలు పెడుతూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు మాట్లాడారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు గట్టిగా పోరాడాలని అంగన్‌వాడీలకు భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి పూర్తి సంఘీభావం, మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీల పోరాటానికి సంఘీభావ నిధి అందజేశారు. యుటిఎఫ్ నాయకులు పావులూరు శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడీ కార్యకర్తలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యంత హీనంగా చూస్తున్నారని, 40రోజుల నుండి నిరవధిక సమ్మెలో ఉన్నప్పటికీ సమస్యలను పరిష్కరించక పోగా ఉద్యోగాలనుండి తొలగిస్తామంటూ బెదిరించడం హీనమైన చర్యని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి తిరుపతిరెడ్డి, తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక నిరసన సమ్మె కొనసాగించారు. కార్యకర్తలు మనోలత పాల్గొన్నారు.

కోరిశపాడు : సెక్టార్ సిడిపిఓ మల్లేశ్వరి అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెను నిర్వీర్యం చేయడానికి అనేక ప్రకటనలు చేస్తుందని, సరైనది కాదని సిఐటియు నాయకులు అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు తెరవకపోతే తొలగిస్తామని బెదిరించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలకు బెదిరింపు కూడా జరుగుతున్నాయి. మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడుతున్నారు. కార్యకర్తలకు ఫోన్లు చేసి మీరు కేంద్రాలను తెరవాలని లేకపోతే అనేక పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, సిఐటియు వారు ఏమి చేయలేరని వాళ్ల కాళ్లు పట్టుకొని మనం ఉద్యోగాల్లో చేరనవసరం లేదని మీరు ముందుగా మీ మీ కేంద్రాలను తెరవాలని మాట్లాడిన మాటలు కూడా ఉన్నాయి.

భట్టిప్రోలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం కొనసాగించారు. స్థానిక కార్యాలయం వద్ద భట్టిప్రోలు, వెల్లటూరు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వేతనాలు పెంచకుండా అంగన్‌వాడీలను తొలగించాలనే ఆలోచన సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈ మనోజ్, రమాదేవి, గృహలక్ష్మి, సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడీలు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న మహిళల ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల అంగన్‌వాడిలు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం శిబిరం కొనసాగించారు.

బాపట్ల : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరింది. అంగన్‌వాడీలపై దౌర్జన్యంగా విధుల్లో చేరాలని హుకుం జారీ చేస్తూ ప్రభుత్వం రకరకాల ఒత్తిళ్ళను ప్రయోగిస్తోందని బాపట్ల ప్రాజెక్ట్ అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైలజరెడ్డి అన్నారు. అంగన్‌వాడీలను సమ్మె శిబిరానికి రానీయకుండా పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. విధుల్లో చేరాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వం మొండిపట్టి వీడి అంగన్‌వాడీలకు జీతాలు పెంచే వరకు సమ్మె కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. శిబిరంలో సామేలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్లలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అద్దంకిలో మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు

చెరుకుపల్లిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మహానేత లెనిన్‌కు ఘన నివాళి

బాపట్లలో లెనిన్ చిత్రపటానికి సిపిఎం నేతల నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రపంచ మానవాళి విముక్తికి, మహెూన్నత సామ్యవాద కలను 1917లో రష్యాలో సాకారం చేసిన మహానేత లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని మార్క్స్, ఏంగెల్స్ అందిస్తే దానికి అప్పటి నిర్దిష్ట పరిస్థితుల్లో తన ఆలోచనలను చేర్చి ఆచరణలో పెట్టిన మహానేత లెనిన్ అన్నారు. ఆయన మరణించి వందేళ్ళు కావస్తున్నా నేటికీ శ్రామిక, పీడిత, తాడిత ప్రజానీకం లెనిన్ చూపిన బాటలో నడుస్తూ తమ హక్కులను సాధించుకుంటున్నారని అన్నారు. లెనిన్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమైన నేతని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం పనిచేస్తున్న పాలకులను ఓడించి, శ్రామిక వర్గ రాజ్యం కోసం కృషి చేయడమే లెనిన్‌కు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, సిహెచ్ మజుందార్, నాయకులు తిరుమలరెడ్డి, శరత్, సామెల్, కోట వెంకటేశ్వరరెడ్డి, ఆర్య, సుభాని పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రపంచానికి సోషలిస్టు వ్యవస్థ అనే దీపాన్ని అందించిన మహనీయుడు కామ్రేడ్ లెనిన్ అని సిపిఐ నాయకులు అద్దంకి నాగేశ్వరరావు అన్నారు. ఏల్చూరులో కామ్రేడ్ లెనిన్ వందవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ అసమానతలు లేని, ఆకలి చావులు లేని, ప్రతి వ్యక్తికి తన శక్తి కొద్ది పని చేసే సోషలిస్టు వ్యవస్థని స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, మేకల రమణయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, చీదర్ల కొండయ్య, పెద్దిరాజు, రాఘవులు, మస్తానమ్మ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : మతం పేరుతో ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా కాషాయ ఫాసిస్టు అజెండాను అమలు చేయటాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు షేక్ మహ్మద్ భాషా అన్నారు. విఐ లెనిన్ నూరవ వర్ధంతిని జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియ ఆధ్వర్యంలో మార్టూరు గన్నవరం రోడ్డులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం ప్రకారం రాజ్యానికి ఏ మతం అధికార మతం కాదని అన్నారు. కానీ నేడు అయోధ్యలో జరుగుతున్న రామ మందిరం, బాల రాముని ప్రతిష్టాపనలో మొత్తం భారత జాతిని ప్రధాని నరేంద్ర మోడీ భాగస్వామ్యం చేయడం, మతం పేరుతో కాషాయ ఫాసిస్టు ఎజెండాను అమలు చేయడమేనని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. కార్యక్రమంలో సుజాత, క్రాంతిసీమ, తస్లీమా, పీకేఎం జిల్లా నాయకులు బొల్లాపల్లి బెంజిమెన్, వలి ఖాన్, విజయ్, శ్రీనివాసరావు, పఠాన్ బాబు, వెంకటేశ్వర్లు, నాగూరు, మొహమ్మద్ పాల్గొన్నారు.

మార్టూరులో లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సంతమాగులూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి 5
సోమవారం 22 జనవరి 2024

అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం మద్దతు

41వ రోజుకు చేరిన నిరసన ● మొక్కవోని ధైర్యంతో పోరాడుతున్న అంగన్‌వాడీ మహిళలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు గత 41 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాల అంజయ్య ఆదివారం మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురిచేసే విధానం అవలంబించడం శోచనీయమని విమర్శించారు. దీనివలన వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ ముందుకు సాగలేదని అన్నారు. రానున్నది ఎన్నికల కాలమని, రాష్ట్రంలో విస్తృత ఓటింగ్ ఉన్న అంగన్వాడీల విషయం గుర్తుంచుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య, నరసింహులు, సింగరయ్య, అంగన్వాడీల నాయకులు స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: గత 41 రోజుల నుంచి జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆదివారం శింగరాయకొండ మండలం కలికివాయి గ్రామంలో పలు కాలనీలలో సంతకాల సేకరణ కార్యక్రమం కెవిపిఎస్ శింగరాయకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి ప్రేమల బాబూరావు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయకపోగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌పై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమల శ్రీనివాసరావు, ప్రేమల మల్లికార్జున్, పొనుగోటి ప్రభాకర్, పొనుగోటి బ్రహ్మయ్య, రావినూతల భాస్కర్, రావినూతల రత్నాకర్, ప్రేమల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండెపి: అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం 41రోజుల నుంచి చేస్తున్న సమ్మెకు పచ్చాకు కూలీలు సంఘీభావం తెలిపారు. ఆదివారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోటి సంతకాలలో భాగంగా సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు ఉన్నా కూడా అంగన్వాడీలు అడుగుతున్న జీతాలు పెంచేది లేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మాట్లాడటం నిరంకుశ పోకడన్నారు. న్యాయసమ్మతమైన వారి డిమాండ్లు పరిష్కరించకపోడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: అంగన్‌వాడీలు తమన్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రమైన నాగులుప్పలపాడులో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 41వ రోజుకు చేరింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నార న్నారు. తమపై ఎస్మా చట్టం ప్రయోగించడం డ్యూటీలో చేరకుంటే వేరేవాళ్లను నియమిస్తామని బెదిరింపులకు గురిచేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఎన్ని బెదిరింపులకు గురిచేసిన మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపురెడ్డి, జిల్లా అధ్యక్షులు కాలం

అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న జాల అంజయ్య

సుబ్బారావు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిచో సోమవారం నుంచి విజయవాడలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ, దుర్గా భవాని, అరుణ, రజని, రమ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని యర్రగొండపాలెంలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లు పర్కిరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాళ్లు మల్లేశ్వరి, పి సుభాషిణి, ఎ నాగమల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సిహెచ్ సునీత, అరుణ, కె జయమ్మ, ఎ నాగరాజుకుమారి, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నాయకులు కోరారు. ఆదివారం పెద్దదోర్నాలలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 41వ రోజుకు చేరింది. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాళ్లు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 41 రోజులకు చేరింది. ఇందులో భాగంగా మద్దిపాడులో ఆదివారం దీక్షలు నిర్వహించారు. చీమకుర్తి మున్సిపాలిటీ కార్మికులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తోందని, సమ్మెను ఆపేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా తిప్పికొడతామని చెప్పారు. చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి లేదని అంగన్వాడీలు, సిఐటియు నాయకులకు స్థానిక పోలీసులు నోటీసులు అందజేశారు. సమ్మెలో

కొండెపిలో అంగన్వాడీ సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సంతకాలు చేస్తున్న పచ్చాకు కూలీలు

సిఐటియు నాయకులు ఉబ్బ ఆదిలక్ష్మి, అంగన్వాడీలు ధనలక్ష్మి తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

గిద్దలూరు రూరల్: అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 41వ రోజు కొనసాగింది. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు, చలో విజయవాడ ధర్నాకు పర్మిషన్ లేదంటూ గిద్దలూరు పోలీసు అధికారులు ధర్నా శిబిరం దగ్గర 149 మందికి నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి స్వర్ణ, ఏ మున్నా మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎంత భయభ్రాంతులకు గురిచేసినా సమ్మె కొన సాగుతుందని, శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలలో అభద్రతా భావం సృష్టించే పద్ధతిలో సమ్మెను ఉధృతం చేసే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పొదిలి: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గత 43 రోజులుగా ధర్నా చేస్తున్నవారికి ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లవద్దని కోరుతూ ఆదివారం పోలీసులు నోటీసులు ఇచ్చారు. మర్రిపూడి మండల కేంద్రంలో దీక్షా శిబిరంలో ఉన్న అంగన్వాడీలకు ఎస్ఐ శివ బసవరాజు ఇచ్చిన నోటీసులను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమ్మెపై ఎస్మా విధించి షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు వారిని విధుల నుంచి తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న వేళ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తీరును వ్యతిరేకిస్తూ జరగబోయే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ దౌర్జన్యంగా అంగన్వాడీ సెంటర్స్ తాళాలు పగులగొట్టినా సులభంగా సెంటర్స్ నడపలేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పొదిలి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం శోభారాణి, నాయకులు ఎస్ శారద, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ, మర్రిపూడి మండల అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

దర్శి: వేతనాలు పెంచాలని దర్శి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు 41వ రోజున సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొండిగా ఉండటం మంచిది కాదని, రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పే విధంగా చేస్తామని అన్నారు. ఈ సమ్మెలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపగా సీఐటీయు, రైతు, డీవైఎఫ్ఐ నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఈమని నాగేశ్వరరావు, గోగు వెంకయ్య, రంగనాయకులు, తిరుపతమ్మ విజయమ్మ, అజితకుమారి, నాగమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా విజయవాడలో జరిగే నిరసన దీక్షకు వెళ్లకుండా ఉండేందుకు సీఐటీయు నాయకులు తాండవ రంగారావు, సందు వెంకటేశ్వరరావుకు ఎస్ఐ రాంబాబు నోటీసులు అందించారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో వారిని కలిసి నోటీసులు ఇచ్చారు.

షర్మిలను పలకరిస్తున్న కృష్ణారెడ్డి

షర్మిలను కలిసిన కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-దర్శి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను ఆదివారం యువజన కాంగ్రెస్ యువజన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కడప విమానాశ్రయంలో షర్మిలను ఆయన కలిసి శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సైదా, నంద్యాల జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతం

పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని ఆహ్వానం కల్యాణ మండపంలో జరుగగా కనిగిరి ప్రాంతం నుంచి పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్లరెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్, హనుమంతునిపాడు మండల అధ్యక్షులు బలసాని కోటేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెలుతుర్ల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

సమస్యలను పరిష్కరించాలి: కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

తమ న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ హెల్పర్స్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమం ఆదివారానికి 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అందె నాసరయ్య, ఎస్‌కె కాశిం, దూదేకుల మస్తానయ్య, డాక్టర్ ఎస్‌కె మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓర్సు అలివేలమ్మకు నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సిపిఎం పెద్దనాగులవరం శాఖ సీనియర్ సభ్యులు ఓర్సు అలి ఆడివయ్య భార్య ఓర్సు అలివేలమ్మ(54) ఆదివారం మృతి చెందారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ప్రైవేట్ హాస్పటల్లో చేర్పించారు. అయినా ఆరోగ్యం సహకరించకపోవడం వలన ఆమె మరణించారు. ఆమె మృతికి సిపిఎం మండల కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. పెద్ద నాగులవరంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ఆమె వంతు సహాయ సహకారాలు అందించారు. ఓర్సు అలివేలమ్మ కుటుంబానికి సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య సానుభూతి తెలిపారు.

అభివృద్ధి చేసి చూపిస్తా: డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో పీసీ పల్లి మండలం బట్టుపల్లికి చెందిన 27 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. డాక్టర్ ఉగ్ర వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కాక ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు రాలేదని అన్నారు. పైగా ప్రజలపై బాదుడే బాదుడు పథకాన్ని తీసుకొచ్చి అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారని, కరెంట్ ఛార్జీలు పెంచారని, చెత్తపై పన్ను

కార్యకర్తలను టిడిపిలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ ఉగ్ర

వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రాణాలతో చెలగాటం ఆడిందని, మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పి మోసం చేశాడన్నారు. కనిగిరి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేసేందుకు గాను ఇచ్చిన 5 గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రా...కదలిరా సభ సాక్షిగా హామీ ఇవ్వడం గొప్ప విషయమని పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తామని అన్నారు. మన్నేపల్లి భాస్కర్, డబ్బుగొట్టు నాగరాజు, ముంగరి జయరావు, గొల్లప్రోలు కృష్ణ, బత్తుల కృష్ణారెడ్డి, ఆలూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భూ హక్కు చట్టాలను రద్దుచేయాలి

26న ట్రాక్టర్ ర్యాలీ జయప్రదం చేయండి - రైతుసంఘం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దశాబ్దాల పాటు శాంతియుతంగా పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను, వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతులకు హాని కల్గించే 3నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాలరాసే 4లేబర్ కోడ్లను అమలు చేస్తున్న మోడీ దుష్ట పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడుకోవడానికి బిజెపి ప్రభుత్వంపై తిరిగి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయని వినోద్ కోరారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో పాలేపు సాంబయ్య అధ్యక్షతన రైతు సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. మోడీ చేతిలో కీలు బొమ్మగా మారిన రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన నూతన భూ హక్కు చట్టాలను వెంటనే రద్దు

బాపట్లలో న్యాయవాదుల రిలే దీక్షలు

చేయాలని కోరారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం జమ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయని వినోద్ మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమంలో అసువులు బాసిన 750మంది రైతు కుటుంబాలకు సహాయం అందించాలని డిమాండ్ చేసారు. ఎనికపాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతుల మెడకు ఉరితాడుగా మారనున్న ఫ్రీ పైడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్ల బిగింపు రాజ్యాంగ, వ్యతిరేక, అప్రజాస్వామిక నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రైతులు, రైతుకూలీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువకులు ఈ నెల 26న మండల కేంద్రంలో జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రైతుసంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, నాగేశ్వరరావు, శానంపూడి వీరయ్య, నాగబోయిన సాంబయ్య, దొడ్డా సదాశివరావు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్– 2023పై స్థానిక న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు తొలి దశ 22తో ముగియనున్నాయనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలా కృష్ణ తెలిపారు. రిలే నిరాహారదీక్షలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్– 2023పై ప్రజలందరినీ చైతన్యం చేసే కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 23నుంచి రెండో దశ నిరసన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

టిడిపిలో చేరిన వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ రాయుడు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కారంచేడు

వైసిపిలో కీలకంగా వ్యవహరిస్తూ పర్చూరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న సాధు కొండలరాయుడు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. వైసీపీ ప్రారంభం నుంచి కీలకంగా వ్యవహరిస్తూ పర్చూరు సోషల్ మీడియాలో ఉత్సాహంగా ఉన్న ఆయన వైసిపి ఇన్చార్జి కృష్ణమోహన్‌పై అసంతృప్తితో గత కొన్నాళ్లుగా దూరంగా ఉన్నాడు. కొండలరాయుడు టిడిపిలో చేరడం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. రావి రామనాథం బాబు పర్చూరు ఇన్చార్జిగా ఉన్నప్పుడు అతనిని వ్యతిరేకించి పర్చూరు వైసిపి ఇన్చార్జిగా ఆమంచి కృష్ణమోహన్ రావాలని సోషల్ మీడియాలో మొదటిసారి పోస్టు పెట్టి, అనంతరం జనవరిలో ఆమంచి కృష్ణమోహన్ వైసిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన రోజు భారీ గజమాల వేసి ఆహ్వానం పలికిన కొండలరాయుడు కొంతకాలానికి ఆమంచి కృష్ణమోహన్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తలను ఆమంచి సరిగా పట్టించుకోవడంలేదని, అందుకే తన మిత్రులతో టిడిపిలో చేరినట్లు తెలిపారు.

చెక్కు అందజేస్తున్న జనసేన నేత వెంకట్

నూకతోటికి ఆర్థిసాయం

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని రమణారెడ్డిపాలెంలో ప్రమాదవశాత్తు సాంబారులో పడ్డ నూకతోటి సురేష్ కుమారుడు రోహన్ ఒళ్ళంతా కాలడంతో గుంటూరు హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ రూ.50వేలు ఆర్థిక సహాయం ఇవ్వాలని చెప్పడంతో తమ్ముడు గరికపాటి గోపి, టిడిపి మండల అధ్యక్షులు కూరపాటి శ్రీను గుంటూరులో హాస్పిటల్‌లో వారి బంధువులకు అందచేశారు.

బ్రెయిలీకి ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

స్థానిక మున్సిపల్ హై స్కూల్ నందు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు విజువల్లి చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. విసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి రవీంద్ర బాబు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంధులందరూ బ్రెయిలీ లిపి నేర్చుకొని అభివృద్ధి పథంలో నడవాలని తెలిపారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో విభన్న ప్రతిభావంతుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. అంధులకు బాపట్లలో హాస్టల్ ఏర్పాటు చేసినట్లయితే దివ్యాంగులందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు జి వీరభద్రరావు, వై నరసింహారావు, ఎం యానాదిరావు, బి నటరాజు, సహా అధ్యక్షులు ఎవి మోహన్‌రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ హెచ్‌ఎం బి రాజశ్రీ, దివ్యాంగుల వైసిపీ అధ్యక్షులు చల్లా రామయ్య, జనసేన అధ్యక్షులు ఆదిశేషు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద ఉన్న 36మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎంవి శివకుమార్ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు రైడ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రావిపూడి ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

హేతువాది సంపాదకులు రావిపూడి వెంకటాద్రి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. రావిపూడి వెంకటాద్రి ప్రథమ వర్ధంతి రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాలులో ఆదివారం నిర్వహించారు. సంస్మరణ సభకు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్షులు మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. భారత హేతువాద సంఘ అధ్యక్షులు కుర్రా హనుమంతరావు మాట్లాడుతూ రావిపూడి రాజీలేని రాడికల్ హ్యూమనిస్ట్ గా జీవించారన్నారు. హేతువాద సంఘ ట్రెజరర్ షేక్ బాబు, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ప్రధాన కార్యదర్శి కరి హరిబాబు, ఏపి హేతువాద సంఘ సహాయ కార్యదర్శి సింహాద్రి

రావిపూడి వెంకటాద్రి ప్రథమ వర్ధంతిసభ

యల్లమందారెడ్డి, షేక్ దరియావలి, హేతువాద సంఘ ట్రెజరర్ కరణం రవీంద్రబాబు, హేతువాద సంఘ పూర్వ అధ్యక్షులు చుంచు శేషయ్య, రావిపూడి మనుమరాలు చెరుకూరి భారతి, అమరావతి హేతువాద సంఘ కార్యదర్శి కళ్యాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ హేతువాద మానవవాద సాహిత్యం ఉపయోగం చాలా ఉందన్నారు. ఈ సభలో తాటి సుబ్బారావు, శ్రీనివాసరావు, బీరం సుందరరావు, సిహెచ్ కోటేశ్వరరావు, మేడూరి లక్ష్మీ నారాయణ, రావి నాగేశ్వరి తదితరులు నివాళి అర్పించారు. మేడూరి రచన "రావిపూడి : భావాలు – ప్రభావాలు" గ్రంథాన్ని షేక్ బాబు ఆవిష్కరించి సమీక్షించారు. ఈ సమావేశంలో రావిపూడి బంధు మిత్రులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ వేధింపులు మానుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చిరంజీవి అన్నారు. కార్మికులపై వేధింపులు మానుకోవాలని హెచ్చరించారు. గతంలో అనేక ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ అసిస్టెంట్ మేనేజర్ తీరు మారకపోవడంతో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం మొదటి రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగ వ్యతిరేక విధానాలు,

దీక్షలు నిర్వహిస్తున్న కార్మికులు

వేధింపులు మానుకోవాలన్నారు. సర్వర్ నందు ఉన్న డ్రైవర్లు, కండక్టర్ల మస్టర్లు ఇవ్వాలని కోరారు. రీ షెడ్యూల్ చేయాల్సిని, పెంచిన కిలోమీటర్లు సర్వీసులు తగ్గించాలని కోరారు. ఉన్న సర్వీసులు రద్దుచేసి వాటినే మరలా స్పెషల్‌గా త్రిప్పి ప్రయాణికులను, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేయడం మానుకోవాలన్నారు. గ్యారేజ్ నందు వెహికల్ కండిషన్స్ మెరుగుపరచాలని అన్నారు. రిలే నిరాహార దీక్షలో ఎస్–ఎస్ఆర్ మూర్తి, పివి రావు, సిహెచ్‌వి రావు, డి రేణుకమ్మ కూర్చున్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతోపాటు పి సురేష్ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ తెలిపారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో జీతాలు పెరగలేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జీతాలు పెంచాలని, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లందరినీ ఎఫ్‌టిఇలుగా గుర్తించాలని, అర్హత ఉన్న వారికి పదోన్నతులు కల్పించాలని, పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని వంటి డిమాండ్లను

ఫీల్డు అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

ప్రభుత్వం దష్టికి తీసుకెళుతున్నామన్నారు. బేస్తవారిపేట మండలం సలకలవీడు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చింతం కోటయ్య యాదవ్ తెలుగు సాహిత్యంలో చేసిన కషికి నార్త్ ఢిల్లీ కల్చరల్ అసోసియేషన్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా కోటయ్య యాదవ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొప్పోలు రామకష్ణ, ఉపాధ్యక్షుడు ఎక్కంటి అక్కిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి పుల్లయ్య, కార్యదర్శులు అంబవరపు కష్ణారెడ్డి, పేరం వెంకట్రావు, పొన్నగంటి మహేంద్ర, కలిగిరి జి శ్రీరామాంజనేయులు, మేడ సుబ్బారావు, గురవారావు, పిక్కిలి రమణయ్య, అంబటి వెంకట కష్ణయ్య పాల్గొన్నారు

శిలాఫలకాన్ని చూపుతున్న ఎమ్మెల్యే స్వామి

మత్స్యకారులను దగా చేసిన జగన్ : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మత్స్యకారులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దగా చేసినట్లు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. మండల పరిధిలోని పాకల గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి అవగాహన కల్పించారు. టిడిపి హయాంలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాకల సముద్రతీరం వద్ద టిడిపి హయాంలో ప్రారంభించిన టూరిజం రెస్టారెంట్ పనులను పరిశీలించారు. సర్పంచి సైకం చంద్రశేఖర్, టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించల బ్రహ్మయ్య, కోనపురెడ్డి వెంకట సుబ్బారావు, కన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - సంతమాగులూరు : మండలంలోని కామేపల్లి, తంగేడుమల్లి గ్రామాలకు చెందిన టిడిపి మద్దతుదారులైన 70కుటుంబాలు వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో వైసీపీలో ఆదివారం చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి హనిమిరెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు కారసాని కోటిరెడ్డి, శేషిరెడ్డి, బ్రహ్మారెడ్డి, గుర్రం కొండలు పాల్గొన్నారు.

ఎస్ఐ సురేష్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వేటపాలెం

రావూరిపేటలోని తన ఇంటి నుండి సెంటర్‌కు వచ్చే క్రమంలో టర్నింగ్ వద్ద ఎదురుగా వస్తున్న సైకిల్‌ను తప్పించబోయి షడన్ బ్రేకు వేయడంతో స్కూటీ అదుపుతప్పి ఎస్ఐ జి సురేష్ కింద పడిపోయారు. కుడికాలు మడం వద్ద తీవ్ర గాయమైంది. చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ పరామర్శించారు.

మాజీ వార్డుమెంబర్ మృతి

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ 14వ వార్డు మాజీ మెంబర్ షేక్.సికిందర్‌బాషా ఆదివారం మతి చెందారు. ఆయన మృతదేహాన్ని వైసిపి మండల అధ్యక్షుడు, వైస్ ఎంపిపి శింగరాయకొండ సామంతుల రవికుమార్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చాడు. వైసిపి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

టిడిపి కార్యాలయం ప్రారంభం

కారంచేడు : టిడిపి కార్యాలయాన్ని ఎంఎల్ఎ ఏలూరు సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీని గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఎఎంసి మాజీ చైర్మన్ అక్కయ్య చౌదరిని కలిసి కొద్దిసేపు మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి, ప్రహ్లాద ఉదయ్, షేక్ ఖాసిం, చిన్న నారాయణ, షరాబంది శ్రీరాములు, రాము శాంతయ్య, టిడిపి పరిశీలకులు వసుంధర దేవి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొండయ్య

టిడిపిని గెలిపించుకుందాం

చీరాల : టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని గవినివారిపాలెం పంచాయితీ లింగాపురం నందు ప్రజా చైతన్య సదస్సు, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, గవినివారిపాలెం గ్రామ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు, పులిమి డోలా శివకుమార్, అవారు సాంబయ్య, విన్నకోట జగదీష్, పోస హరిబాబు, వంగపాటి నరసింహారావు, గోసా శీను, భవనగిరి గురునాథ్, నర్రా తిరుపతయ్య, తిరుపతి రాయుడు, పాండు పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న సుభాషిణి

పంటలు పరిశీలన

కొత్తపట్నం : మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ప్రకతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన శనగ, మినుము, పంటలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజరు సుభాషిణి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ కంది ,పొద్దు తిరుగుడు ఆవాలు, ధనియాలు, సరి హద్దు పంటలుగా జొన్న ,మొక్క జొన్న సాగు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శనగలో పచ్చ పురుగు , పొగాకు లద్దె పురుగు నివారణ కోసం దశపర్ని అజ్ఞాస్త్రం కషాయం భాగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి, నరసింహులు , శిరీషా, ఇందిరా, మాధురి, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

విశ్రాంత పిఆర్ ఎఇ గిరిధర్ మృతి

వేమూరు : మండలంలోని వెల్లబాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కంఠంనేని రవీంద్రబాబు అన్న పంచాయతీరాజ్ విశ్రాంత ఏఈ గిరిధర్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన మృత దేహానికి మాజీమంత్రి నక్క ఆనందబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. గిరిధర్ కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె, తెనాలి ప్రాంతాల్లో పనిచేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఎఎంసి మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన్, ప్రసాద్ ఉన్నారు.

క్రికెట్ విజేత బళ్లారి జట్టు

మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్న ప్రసాద్

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆధ్యంలో నిర్వహించిన దక్షిణ భారత స్థాయి క్రికెట్ పోటీల్లో బళ్ళారి జట్టు ఘన విజయం సాధించింది. శ్రీకాకుళం జట్టుతో ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో ఒక వికెట్ తేడాతో గెలుపొందింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీకాకుళం జట్టు నిర్ణిత 20ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు సాధించింది. అందులో ఎస్‌డిఎన్‌వి ప్రసాద్ అత్యధికంగా 33బంతుల్లో 42పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగుకు దిగిన బళ్ళారి జట్టు 18ఓవర్లలోనే 6వికెట్ల నష్టానికి 169పరుగులు చేసి విజయం సాధించింది. 35బంతుల్లో 54పరుగులు చేసి జట్టు విజయానికి కారకుడైన శివరాజ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇందులో రెండు ఫోర్లు, ఐదు సిక్సులు ఉన్నాయి. 3వ స్థానం కోసం ఉదయం జరిగిన పోటీలో ఒంగోలు జట్టుపై మార్టూరు జట్టు నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా శ్రీకాకుళం జట్టుకు చెందిన ప్రసాద్ ఎంపికయ్యాడు. బెస్ట్ బౌలర్‌గా సిహెచ్ శివ, బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా ఎండి తహ, బెస్ట్ కీపర్‌గా తుషార్ సింగ్, బెస్ట్ ఫీల్డర్‌గా సాత్విక్ ఎంపికైనట్లు నిర్వాహకులు తులసి శివ నాగేశ్వరరావు తెలిపారు. మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ వరుసగా రూ.3లక్షలు, రూ.2లక్షలు, రూ.లక్ష నగదు బహుమతులను అందించారు. టోర్నమెంట్లో 20మంది రంజీ ఆటగాళ్ళు, ఇద్దరు ఐపిఎల్ ప్లేయర్స్ కూడ భాగం పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కఠారి అప్పారావు, నీరుకట్టు వాసుబాబు, కోటా శ్రీనివాసరావు, నూతలపాటి బలరాం, ఉప్పలపాటి అనిల్, రామకృష్ణ, కాలేష పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆమంచి

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థి దశ నుండే విద్యపై మక్కువతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పెసల మస్తానరావు అన్నారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చల్లారెడ్డిపాలెం కొత్త యానాది కాలని నందు ఆదివారం 17వ ట్యూషన్ సెంటరు ఏర్పాటు చేశారు. విజయవాడలో 7, హైదరాబాద్‌లో 5 ఉచిత ట్యూషన్ కేంద్రాలు నడుపుతున్నామని తెలిపారు. ఈ రోజు 17వ ఉచిత ట్యూషన్ కేంద్రం ప్రారంభిస్తున్నామని చెప్పారు. చదువు ఒకటే కాకుండా మోరల్స్, సివిక్స్ సెన్స్, ఎత్తిక్స్, హ్యూమానిటీ, డిస్కప్లైన్, ఫంక్చువాలిటీ లాంటివని చెప్పారు. మహాత్మ గాంధీ, అంబేడ్కర్, లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభ భాయ్ పటేల్, ప్రకాశం పంతులు, పొట్టి శ్రీరాములు వంటి వారి జీవిత చరిత్రలు చదవాలని చెప్పారు. న్యూటన్, ఐన్‌స్టీన్ వంటి శాస్త్ర వేత్తల చరిత్రలు చదవాలని అన్నారు. మదర్ థెరీసా లాగా మానవత్వం కలిగి ఉండాలని చెప్పారు. పిల్లలందరూ ఉన్నత మైన విలువలతో నడుచుకోవాలి అన్నారు. భవిష్యత్తులో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. తల్లి తండ్రులను, దేశాన్ని ప్రేమించాలని అన్నారు. ట్యూషన్ సెంటర్ల కోఆర్డినేటర్ పులి నిరంజన్, తవ్వ సాయి ప్రదీప్, పాస్టర్ ఎన్ని బేరా ఆరోగ్యం, ట్యూషన్ మాస్టర్, రాష్ట్ర యువ నాయకులు మాదిగాని తరుణ్ పాల్గొన్నారు.

చిన్నారులకు ట్యూషన్ ప్రారంభిస్తున్న పెసల మస్తానరావు

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన కసుకుర్తి ఉదయ్ కుమారి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు ప్రభుత్వం నుండి అందాల్సిన భీమా చెక్కును వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు చేతుల మీద ఆదివారం అందజేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుపేదలకు ఇబ్బంది కలగకుండా భీమాను అందజేస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయ భాస్కరి, వైసిపి మండల కార్యదర్శి మోర్ల శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ కుందేటి రమేష్, నాయకులు వేల్పూరి నాగేశ్వరరావు, బాలసుబ్రమణ్యం, బాలాజీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

బీబా చెక్కు అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బాబర్ బాషా

ఇంకొల్లు రూరల్ : టిడిపి మైనారిటీ సెల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ బాబర్ బాషా, షేక్ బాజీ, ఇంకొల్లు పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మీరావలి, మస్తాన్ వలి నియమితు లయ్యారు. నూతన కమిటీని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆమోదించారని టిడిపి అధ్యక్షులు నాయుడు హనుమంతరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ వలి, ఇడుపులపాడుకు చెందిన షేక్ మహబూబ్ సుభాని, ఇంకొల్లుకు చెందిన సయ్యద్ కీదరవలి, షేక్ సూరజ్, షేక్ ఖాసిం, పావులూరుకు చెందిన షేక్ సుభాని, నాగండ్లకు చెందిన షేక్ మోదిన్, కొణికి గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా, కొణికికి చెందిన సయ్యద్ కరీముల్లా, ఇంకొల్లుకు చెందిన పటాన్ బాజీ, మహమ్మద్, ఇసుబ్, షేక్ కలేషా ఎన్నికయ్యారు. మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ ఖాజావలి, షేక్ సుభాని, సయ్యద్ సైదా పీరా, సయ్యద్ అన్వర్, షేక్ మీరావలి, షేక్ మహమ్మద్ అలీ, షేక్ సూరజ్, షేక్ సుభాని, షేక్ నూర్ భాషా, షేక్ ఈసుబ్ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.

అగ్నిఅస్త్రం తయారీపై శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు : మండలంలోని అడవిపాలెం గ్రామంలో వివిధ పంటలు సాగు చేస్తున్న రైతులకు అగ్ని అస్త్రం కషాయం తయారీపై ఆదివారం అవగాహన కల్పించారు. ఒక ఎకరానికి 10నుండి 15లీటర్ల ఆవు మూత్రం, ఒక కిలో పొగాకు, అరకిలో వెల్లుల్లి, అరకిలో పచ్చిమిర్చి, ఐదు కిలోల వేప ఆకులను ఒక మట్టి కుండలో గోమూత్రంతో ఉడికించి పాత్రను కిందకి దించిన తర్వాత 48గంటలు చల్లార్చిన పిదప ఎకరానికి కేవలం 2.5 లేదా 3 లీటర్ల అగ్ని అస్త్రం కషాయం పంటలపై పిచ్చికారి చేసినట్లయితే పురుగులు అదుపులో ఉండి మంచి దిగుబడులు వస్తాయని సూచించారు.

పాము కాటుకు చిన్నారి మృతి

ప్రజాశక్తి - వేమూరు : అమర్తలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన మానుకొండ దానయ్య కుమార్తె వర్ధిని (11) నెలలు ఆదివారం ఉదయం పాము కాటుకు గురైంది. గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెం రాజు ఆ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఫౌండేషన్ ద్వారా తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘుపతి

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

మండలంలోని మూలపాలెం గ్రామంలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు దుప్పట్లు శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం అవ్వ, తాతలకు ఉపయోగపడేలా దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి సహాయ, సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ట్రస్టు స్థాపించిన 20ఏళ్ల నుంచి అనేక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

జనసేన ప్రతినిధిగా మురళీకృష్ణ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

జనసేన అధికార ప్రతినిధిగా ఇమ్మడిశెట్టి మురళీ కృష్ణను ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు నియమించినట్లు నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ తెలిపారు. స్థానిక జనసేన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ పార్టీని బలపరచడం కోసం కృషిచేయాలని అన్నారు. ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని, బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వహిస్తానని అన్నారు. పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని చెప్పారు. తనకు సహకరించిన నామన శివన్నారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుండుపల్లి తులసి కుమారికి ధన్యవాదాలు తెలిపారు.

పర్చూరు : జనసేన ఎన్నికల సెంట్రల్ కమిటీ కన్వీనర్‌గా ఆలా అనిల్ కుమార్‌ను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా అనిల్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జనసేనానికి, నాగేంద్ర బాబుకు నాదెండ్ల మనోహర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేనాని అప్పగించిన బాధ్యతలను అమలు చేస్తానని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

ఆర్‌టిసి కంట్రోలర్ నిజాయతీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో పర్సు పోగొట్టుకున్న మహిళకు పర్సు అందజేసి ఆర్టీసీ కంట్రోలర్ బాబు తన నిజాయితీని నిరూపించుకున్నారు. జి వసుంధర అనే మహిళ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో పర్సు పోగొట్టుకుంది. సదరు పర్సును కనమర్లపూడి మారుతి గమనించి కంట్రోలర్ బాబుకు అందజేశాడు. బాధిత మహిళ పర్సు పోయిందంటూ రోదిస్తుండటం గమనించిన కంట్రోలర్ వసుంధర వద్ద వివరాలు తెలుసుకొని పర్సు అందించారు. పర్సులో రు.6,500 నగదుతో పాటు, ఏటిఎం కార్డు, పాన్ కార్డులు ఉన్నాయి.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని దండుబాటలో ఆదివారం వేకువ జామున పోలీసుల కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 184 క్వాటర్ బాటిల్స్, ఓ ఫుల్ బాటిల్ మద్యం స్వాధినం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేశారు. సరైన పత్రాలు లేని 10 బైకులు స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. డిఎస్పి ప్రసాదరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని సిఐ శేషగిరిరావు, ఎస్సైలు జనార్ధన్, శ్రీనివాస్, సాల్మన్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ముందస్తు నోటీసులు

ప్రజాశక్తి-కొండపి

ఛలో విజయవాడకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న అంగన్‌వాడీలకు పోలీసులు ముందస్తుగా నోటీసులు పోలీసులు అందజేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతులు లేనందుకు ఎవరు వెళ్లరాదని నోటీసులు అందజేశారు. **గిద్దలూరు రూరల్ :** ఛలో విజయవాడకు అనుమతి లేదని వెళ్లరాదంటూ అంగన్‌వాడీలు పోలీసులు ముందస్తుగా నోటీసులు అందజేశారు.

పర్చూరులో నోటీసు అందజేస్తున్న మహిళ పోలీసు

పర్చూరు : అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు వెంకటరత్నంకు పోలీసులు ఆదివారం రాత్రి నోటీసు ఇచ్చి గృహ నిర్బంధం చేశారు. మండల పరిధిలోని నాగులపాలెంలో ఆమె నివాసానికి మహిళా పోలీసులు వచ్చి నోటీసు అందజేశారు. విజయవాడ ధర్నాకు వెళ్లడానికి వీల్లేదని హెచ్చరించారు.

కొండపిలో నోటీసు అందజేస్తున్న పోలీసు

కష్టజీవుల కోసం పోరాడిన మహోన్నతవ్యక్తి లెనిన్

సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు వై.సిద్ధయ్య

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

ప్రపంచంలో కమ్యూనిస్టు నాయకత్వాన కష్టజీవుల రాజ్యం కోసం (సోషలిస్ట్ రాజ్యం) పోరాడి సాధించిన మొట్టమొదటి మహోన్నత వ్యక్తి లెనిన్ అని సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు వై.సిద్ధయ్య పేర్కొన్నారు. నాగులుప్పలపాడు ప్రజాసంఘాల కార్యాలయంలో మార్క్సిస్ మహోపాధ్యాయుడు లెనిన్ శతవర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు ఈసభకు సిపిఎం జిల్లా నాయకులు జె.జయంతిబాబు అధ్యక్షత వహించారు ఈసందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ లెనిన్ రష్యాలో పెట్టుబడి, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా శ్రామికులు, రైతులు, కార్మికులను ఏకం చేసి జార్ చక్రవర్తి ప్రభుత్వాన్ని కూల్చి ప్రపంచంలోనే మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించారన్నారు 30 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. రైతులు, కార్మికులు జీవన ప్రమాణాలపై అధ్యయనం చేశారన్నారు. ప్రస్తుత సమాజం కష్టజీవుల కోసం మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆదిశగా కమ్యూనిస్టులకే సాధమన్నారు. నేడు భారతదేశంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. అప్పట్లో పనిగంటలు భారం తగ్గించి 8గంటల పని విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. నేటి పాలకులు 12 గంటల పని భారాన్ని పెంచి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. సమ్మె భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అని తెలిపారు. ఆ హక్కును కాలరాస్తూ అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా చట్ట ప్రయోగించడం దుర్మార్గమని తెలిపారు. రానున్నకాలంలో యువత లెనిన్ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్మికులు రైతులు ,ఉద్యోగుల పక్షాన నిలబడే వామపక్షాలను బలపర్చాల్సిన అవసర ముందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ ,జి. బసవపున్నయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్ధయ్య

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఈదుమూడి గ్రామంలో మనం-మనఊరు-మన ఈదుమూడి సేవా సంస్థ వ్యవస్థాపకుడు కావూరి వాసు ఆధ్వర్యంలో ఒంగోలు శ్రీరామ్ మల్టీస్పెషాలిటీ వైద్యశాల వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ పేదలకు వైద్యసేవలు అందుబాటులో లేని తరుణంలో తమ సంస్థ ద్వారా వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ జాస్విన్ , డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రసాదు, డాక్టర్ ఏడుకొండలు ఇసిజి,బిపి షుగర్, యూరిక్ యాసిడ్ ,నరాల స్పర్శ తదితర వ్యాధులకు సంబంధించి 163 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల మేనేజరు దాసరి సుధాకర్ యాదవ్ ,పిఆర్‌ఒలు రవి, నాగరాజు,పున్నయ్య, సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

28న పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడులోని కెవి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 28న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి, రిమ్స్ మాజీ డైరెక్టర్ బండెల అంజయ్య తెలిపారు. మద్దిపాడులోని శ్రీ నటరాజ కళాకేంద్రంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇనఛార్జి ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి, జి.నరసింహారావు, రంగ నాయకులు ,సుబ్బరామిరెడ్డి, కె. సుబ్బారావు, ప్రభుదాసు, ఆదినారాయణ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ఓటరు దినోత్సవాన్ని జరపాలి

ఒంగోలు కలెక్టరేట్ : అంబేద్కర్ స్ఫూర్తితో ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలులోని తన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా, లింగ భేదం లేకుండా వయోజనులకు ఓటు హక్కును రాజ్యాంగంలో కల్పించారన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో జమీందారులు, భూస్వాములు విద్యావంతులైన 15 శాతం మంది ప్రజలకే ఓటు హక్కు ఉండేదన్నారు. ఇవన్ని చూసిన అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించాడన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, కాకుమాను రవి పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ 6వ వార్డు మెంబరు బంకా కృష్ణ, ఎదురింటి నరేంద్ర, ఎస్‌కె.సుభాని, ఎస్.షరీఫ్, ఎస్‌కె.సుల్తాన్ బాషా, చోడబత్తిన అశోక్‌కుమార్. పాలకీర్తి మల్లికార్జున ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. అదేవిధంగా పాకల క్రాంతి నగర్, పట్టపుపాలెంకు చెందిన వాయల బాబు, వాయల ఆంజనేయులు, ఎల్లంగిరి హరి, నరేష్, వాయల జైబాబు ఆధ్వర్యంలో 25 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, శీలం సుబ్రహ్మణ్యం, సుదర్శి ప్రసాదరావు, నర్రా రాంబాబు, బొడ్డు బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకొనేందుకు చర్యలు

- రైతు భరోసాలో పెట్టుబడి సాయం
- 92 శాతం ఈ క్రాప్ నమోదు
- పంటల బీమా ద్వారా రూ.182 కోట్లు పంపిణీ
- రైతులకు ఇతోధికంగా రుణాలు
- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

ముఖాముఖి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. మిచౌంగ్ తుపాన్ కారణంగా జిల్లా 4,975 ఎకరాలలో వివిధ పంటలకు నష్టం వాటి ల్లిందన్నారు. ఎన్యుమరేషన్ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. పిఎం కిసాన్ - వైఎస్‌ఆర్ రైతు భరోసాలో అర్హులైన రైతుల ఖాతాలలో ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. కౌలు రైతులకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో పంట రుణాలు అందించినట్లు తెలిపారు. ఈ- క్రాప్‌లో 96 శాతం పంటలను నమోదు చేసుకున్నామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, ఇతర రాయితీల గురించి జిల్లా వ్యవసాయ అధికారి ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే...

జిల్లాలోని రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాం. ఇటీవల మిచౌంగ్ తుపాన్ కారణంగా 4975.05 ఎకరాలలో రైతులు సాగు చేసిన అలసందలు, మినుము, పొగాకు, నువ్వులు తదితర పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 3,775 రైతులు నష్టపోయారు. ఎన్యుమరేషన్ చేసి రూ.28.2 కోట్లు నష్టం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదికలు పంపాం.

పెట్టుబడి సాయం నగదు జమ...

పిఎం కిసాన్ -వైఎస్‌ఆర్ రైతు భరోసా ద్వారా 2019-2022 వరకూ 2.86 లక్షల మంది రైతులకు రూ.1,421 కోట్ల రూపాయలు ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసింది. 2023 మొదటి విడతలో 213 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ అయింది. కౌలు రైతులు 5,802 మందికి రూ.4.35 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. 2022లో 2.95 లక్షల మంది రైతులకు రూ. 122.03 కోట్లు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.339.14 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యింది.

92 శాతం ఈక్రాప్ నమోదు

జిల్లాలో ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఈ-క్రాప్‌లో పంటలు నమోదు చేస్తున్నాం. 2023-24 సంవత్సరంలో ఆర్థిక సంవత్సరం ఖరీఫ్‌లో 96 శాతం, రబీలో 1,89,703 ఎకరాలు నమోదు చేయాలన్నది లక్ష్యం కాగా 1.72,283 ఎకరాలలో 92 శాతం నమోదు అయింది.

పంటల బీమా ద్వారా రూ.182 కోట్లు పంపిణీ

పంటల బీమా పథకం ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు రూ. 182 కోట్లు పంపిణీ చేశాం. ఇందులో కంది నష్టపోయిన రైతులకు రూ.171 కోట్లు చెల్లించాం. జిల్లాలో 36,286 సిసిఆర్‌సి కార్డులు పంపిణీ చేయటం లక్ష్యం కాగా 34,961 కార్డులు అందజేశాం. మరో1,355 మంది కార్డులు అందజేయాల్సి ఉంది.

రైతులకు ఇతోధికంగా రుణాలు

జిల్లాలోని రైతులకు ఇతోధికంగా పంట రుణాలు, టర్మ్ రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఖరీఫ్ సీజన్‌లో 2,27,179 మంది రైతులకు పంట రుణాలుగా రూ. 4,552 కోట్లు లక్ష్యం కాగా రూ.4055 కోట్లు ఇచ్చి 83 శాతం సాధించాం, 1,27,457 మంది రైతులకు టర్మ్ రుణాలు రూ.2,297 కోట్లు లక్ష్యం కాగా రూ.2,590 కోట్లు ఇచ్చి 112 శాతం సాధించాం. మొత్తం 3,54,636 మంది రైతులకు రూ.6645 కోట్లు, పంట, టర్మ్ రుణాలుగా అందజేశాం. రబీ సీజన్‌లో 3,86,436 మంది రైతులకు పంట రుణాలు రూ.2534 కోట్లు లక్ష్యం కాగా రూ.2966 కోట్లు ఇచ్చి 83 శాతం సాధించాం. టర్మ్ లోన్స్ రూ.1,194 కోట్లు లక్ష్యం కాగా రూ.846 కోట్లు ఇచ్చి 70 శాతం సాధించాం. మొత్తం 4,09,842 మంది రైతులకు రూ.3812 కోట్లు పంట, టర్మ్ రుణాలు అందజేశాం.

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రాలు, పిఎసిఎస్ వద్ద అందుబాటులో ఉన్నాయి. రైతుల డిమాండ్‌ను బట్టి మరిన్ని ఎరువులు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

హనిమిరెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - పంగులూరు

పల్లెపల్లెకు హనిమిరెడ్డి అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అరికట్లవారి పాలెం గ్రామంలో వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డి ఆదివారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకుల, గ్రామస్తులు ఆయన ఘన స్వాగతం పలికారు. బాణాసంచా పేల్చుకుంటూ , డప్పు వాయిద్యాలతో గ్రామంలోకి తీసుకువెళ్లారు. తొలుత దళితవాడలో హనిమిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేస్తేనే పేదల బతుకులు మారుతున్నాయన్నారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి పేదలకు అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని పేదలంతా ఆశీర్వదించాలన్నారు.తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, తాను అద్దంకి ప్రజల ఆదరాభిమానాలను మరిచిపోనని, పజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు స్వయంపు హనుమంతరావు, గ్రామ సర్పంచి స్వయంభు సురేష్, వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు జంపని రవిబాబు, ముప్పవరం సర్పంచి రౌతు సాంబశివరావు, నాయకులు గొల్లపూడి నాగేశ్వరరావు, బొడ్డు రాజేష్, ముప్పవరం ఎంపిటిసి గంగాధర్, వైసిపి రైతు సంఘం అధ్యక్షుడు తోట రామాంజనేయులు, శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు